## కొత్త రచయితలు

# లవ్ స్టోరీ

# ఎనదర్ లవ్‌స్టోరీ

నాకు మొదట్నుంచీ కొంచెం రిజర్వ్‌డ్‌గా వుండే అలవాటు. ఒక్కసారి ఎవరైనా పరిచయమైతే చాలు, జనకరాజ్ మాటల్లో "ఎక్కడికో" వెళ్ళి పోతుంటాను. అందుకే ఫ్రెండ్స్ అంటారు 'నువ్వొత్త M.P.రా' ని అమ్మాయిలైతేనేమో ముద్దుగా 'మౌని' అంటారు. అలాంటి నేను దానిలో పడ్డాను ఊపిరాడని చేపను నీళ్ళలో వదిలినట్టుగా! దేనిలో అని అడక్కండి. చార్లీ చాప్లిన్ నుంచి చార్లెస్ శోభరాజ్ వరకు పద్దెనిమిదేళ్ళ టీనేజ్‌లో దేనిలో పడ్డారు! దాన్నే ప్రేమ అని తెలుగులో, మొహబ్బత్ అని హిందీలో-అఫ్ కోర్స్ ప్యార్ అని కూడా-కాదర్ అని తమిళంలో, 'లవ్' అని ఇంగ్లీష్‌లో అంటారని మీకు తెలుసునని నాకు తెలుసు! మరైతే నా కథ కాని ప్రేమ కథలోకి వెళ్దామా!

* * *

అవి కొత్తగా మెడికల్ కాలేజీలో చేరిన రోజులు. భయం, ఉత్సాహం, ఉత్సుకత కలగాపులంగా కలిసిన చూపుల్తో బెరుకు బెరుగ్గా కాలేజీలో అడుగు పెట్టిన రోజులు.

ప్రొఫెసర్ గారు క్లాసు రూములోకి వచ్చారు. తనని తాను క్లాసుకి పరిచయం చేసుకొని తర్వాత విద్యార్థుల పేర్లు వరుసగా పిలవడం మొదలెట్టాడు. 'ఎస్. సార్' అనాలో 'ప్రెజెంట్ సార్' అనాలో తెలియక సందిగ్ధావస్థలో వున్నప్పుడే నా పేరు పిలవడం, నేను రెండూ పలకడం, క్లాసు గొల్లుమనడం ఒకదాని వెంట మరొకటి జరిగి. పోయాయి. తరువాత పిలిచిన పేరు విని చూశాను ఎవరా అని. 'దీప్తి' పేరులానే వుంది. నిజానికి నాకు ఆరిదాన్ని వర్ణించడం రాదు. అలాగని వర్ణించకుండా వుండలేను. అందం అమాయకత్వం కలబోసి, తొడిమెకు ముళ్ళులేని గులాబీలా రోజ్‌కలర్ చుడీదార్‌లో వుంది. ఒక్కసారి చూస్తే మళ్ళీ చూడాలనిపించే అందం ఆమెది. ముఖ్యంగా అందమైన కళ్ళ సాయంతో చిరునవ్వు నవ్వినప్పుడు.

మొదటిసారిగా మాటలు కలవడం ఎనాటమీ థియేటర్లో స్కాల్పెల్ షార్పెన్ చేసుకొందామని షార్పెనర్ దగ్గరికి వెళ్ళాను. సరిగ్గా అప్పుడే వసంత కోసం ఎదురు చూస్తున్న కోయిలలా (?) దీప్తి కూడా అక్కడికి వచ్చింది. ఒక్క నిముషం మౌనం తరువాత కళ్ళతో పలకరింపులు ప్రారంభమై మాటల మాటను కొద్దిగా విప్పినట్టుగా ఒకే సారి 'హలో' అనుకొని, చిరునవ్వులు చిందించుకున్నాం. ఇక్కడ్నుంచి ప్రారంభమైంది మా స్నేహం.

* * * *

రోజులు నెమ్మదిగా కదులుతున్నాయి. ప్రెపరేషన్‌డే కాంపిటీషన్స్ జరగడం, అందులో నాకు పొయిట్రీలో ప్రయిజు రావడం ఊహించనంత వేగంగా జరిగి పోయాయి. రిజల్ట్సు అనౌన్సు చేసిన తర్వాత మొట్ట మొదట కంగ్రాట్స్ చెప్పింది దీప్తి! అప్పుడు గమనించాను. తన కలువల్లాంటి కళ్ళలో మెరుపులు. "కమాన్! లెటజ్ సెలబ్రేట్" అని తనే అంది. "ఊ" అని చాలా ఎగ్జయిటెడ్‌గా బయల్దేరాను-కారణం ఒకమ్మాయితో కలిసి నడవడం అదే మొదటి సారి కనుక! కరిగిపోతున్న ఐస్ క్రీమ్స్ తింటూ, గడచిన కాలంలో తన గురించి తను, నా గతం నేను ప్రస్తుతంలో తవ్వుకుంటూ గడిపాం. మరిప్పుడే మొదలైంది మా పేరు తెలియని అనుబంధం!

* * * *

ఒక రోజు రొక్షకోపంగా నా దగ్గరికి వచ్చి "గౌతమ్ నీతో మాట్లాడాలి" అంది. "ఏమైంది" అని కంగారుగా వెళ్ళిన నన్ను తనే అడిగింది, "మన క్లాస్‌మేట్ అయిన ఒకమ్మాయిని కామెంట్ చేశావా"అని. అసలు సంగతేమిటంటే కొన్నాళ్ళ క్రితం క్లాస్‌కి స్నేహితులతో కలిసి వెళుతుంటే మాలో ఒకడు 'కెవ్' అని అరిచాడు. ఆ అమ్మాయి వెనక్కి తిరిగి కోపంగా చూసి వెళ్ళింది. కారణం ఆ అమ్మాయి పేరు కె.వి. లలిత కావడం, మేంముద్దుగా 'కెవ్' అనడం. ఈ విషయం దీప్తితో చెప్పి 'సారీ' వేడుకొని "అయినా వాళ్ళు నన్నుకొంటే నీకెందుకు కోపం" అని అడిగాను. దానికి సమాధానం మాటల్లో కన్నా ముఖ కవళికల ద్వారా చెప్పి ఇలా అంది: "మరి నాకిష్టమైన వాళ్ళను గురించి తప్పుగా అనుకుంటే నాకు బాధగా వుండదా"అని! నా గుండె లయ తప్పింది. తీయటి అనుభూతికి లోనయ్యాను. మరిప్పుడే ప్రారంభమైంది- మా మధ్య ఆకర్షణ!!

* * *

దీప్తి కళ్ళలోకి సూటిగా చూసి మాట్లాడాలంటే బెరుకు. తనతో ఏవేవో చెప్పాలనీ, ఎన్నెన్నో పంచుకోవాలనీ దానికే ప్రేమ అని పేరు పెట్టుకున్నా దీప్తి అంతరంగం అర్థం కావట్లేదు. అపార్థం చేసుకొంటుందేమోనని భయం. చివరికి నేను ఎదురు చూసిన రోజు రానే వచ్చింది. ఏప్రిల్ 1 దీప్తి పుట్టిన రోజు. జంటగా వున్న గులాబీలను కొని దాని మీద నాకిష్టమైన కొటేషన్‌ను White Paper మీద రాసి అంటించాను. అందులో "Love is the Principal means of escape from lonelyness which effects most men and women through out the greater part of

రచయిత చిరునామా:
వి.రమేష్
50, మెన్స్ మెడికల్ హాస్టల్,
కర్నూలు - 2



ite" అని వ్రాసి వుంది. దాన్ని అందంగా ప్యాక్ చేయించి హుషారుగా [illegible] బైక్ మీద బయల్దేరాను. అంత దూరంలో తనను చూడగానే ఎక్సలరేటర్ రైజ్ చేయడం, ముందున్న గుంటను చూడక పోవడం, బైక్ బోల్తా కొట్టడం క్షణంలో జరిగి పోయింది.

* * * *

కళ్ళు తెరిచేటప్పటికి కళ్ళనిండా నీళ్ళతో, వణికే పెదవులతో ఎదురుగా దీప్తి. బెడ్ మీద నేను. మెల్లిగా నా మీదకు వంగి ముంచుకువస్తున్న సిగ్గును, పెల్లుబుకుతున్న ఆనందాన్ని కలబోసి నా చెవిలో గుస గుస లాడింది, ఒకే ఒక మూడు పదాల వాక్యంతో ''

—"I LOVE YOU" అని!

◆